# అడల్ట్స్ ఓన్లీ కథ

ఆకునూరి మురళీకృష్ణ

# బంధం

**శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన**

''ఇవాళెలాగైనా ప్రోగ్రాం పెట్టాల్సిందే.. మన కిరణ్‌కి కూడా అర్హత వచ్చేసింది మరి..'' అని మోహన్ వాసుతో అనడం వినిపించింది.

తన ఇంట్లో కూర్చొని పని చేసుకుంటున్న కిరణ్ వాళ్ళ వైపొకసారి చూసి చిన్నగా నవ్వేడు.

వాళ్ళనుకుంటున్న 'అర్హత' ఏమిటో తనకి తెలుసు. ఇవాళ ఉదయం రైలుకే రవళి, పిల్లలు సెలవలకి పుట్టింటికి వెళ్ళారు. దాన్నే వాళ్ళు 'అర్హత' అంటున్నారు.


''మరి కిరణ్ ఏమంటాడో?'' అన్నాడు వాసు.

''ఏమంటాడు? ప్రోగ్రాం వెయ్యకపోతేనే బాధపడతాడు. తనకిలాంటి స్నేహితులు దొరికారేంటా అని'' నవ్వుతూ అంటూ కిరణ్ సీటు దగ్గరకి వచ్చాడు మోహన్.

కిరణ్ కూడా నవ్వాడు. నిజానికి తనకివాళ చాలా అలసటగా వుంది. ఎంత తొందరగా ఇంటికెళిపోదామా అని వుంది. రవళి వాళ్ళు వెళ్ళి కొన్ని గంటలే అయినా ఎన్నాళ్ళో అయిపోయినట్లు దిగులుగా వుంది.

అంతలోనే మళ్ళీ ఏదో ఉత్సుకత.

మోహన్ ప్రోగ్రాం వేసాడంటే సాదాసీదాగా వుండదు. ఏదో ఒక ప్రత్యేకత వుంటుంది.



''సాయంత్రం ఊర్వశిలో మంచి ప్రోగ్రాం వుంది గురూ. నా తరఫునుంచి నువ్వూ నేనూ వాసు..మా ఫ్రెండ్స్ ఇద్దరు ఎల్.ఐ.సి.లో పనిచేస్తారు తెలుసు కదా..వాళ్ళు... అంతే! తొందరగా కట్టేసి పోదాం'' కిరణ్ భుజం మీద చెయ్యేస్తూ అన్నాడు మోహన్.

''ఇవాళ నాకు ఒంట్లో బాగోలేదు. ఇంకో రోజు చూద్దాంలే'' మొహమాటంగా అన్నాడు.

''ఏంటి విషయం? అప్పుడే అర్ధాంగి మీద బెంగ పెట్టేసుకున్నావా?'' అల్లరిగా అన్నాడు మోహన్.

''ఛ..అదేం కాదు..'' అన్నాడు కిరణ్.

''మరింకేంటి? ఇలాంటి అవకాశాలు చాలా అరుదుగా వస్తాయి. సరదాగా అంతా కలిసి ఎంజాయ్ చేద్దాం. ఇంకేం మాట్లాడకు'' అంటూ వాసుతో కలసి కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో మునిగిపోయాడు మోహన్.

ఆలోచిస్తున్న కొద్దీ మోహన్ వాళ్ళతో వెళ్ళడమే నయమనిపించింది కిరణ్‌కి. ఇప్పుడు ఇంటికి వెళితే ఒంటరిగా ఇంటి దగ్గర బోర్..

దాన్ని భరించడం కంటే, కాసేపు వీళ్ళతో కూర్చుంటే కాలక్షేపం అవుతుంది అనుకుని లేచి హుషారు తెచ్చుకుని పనిచేయడం మొదలుపెట్టాడు.

పెళ్ళైన దగ్గర నుంచీ రవళి వాళ్ళ ఊరూ తమ ఊరు దగ్గర దగ్గరే అవడం వల్ల ఆమె ఎన్నిసార్లు పుట్టింటికెళ్ళినా తనకేం అనిపించేది కాదు. ఇప్పుడు తాము ప్రమోషన్ మీద దూరంగా ట్రాన్స్‌ఫర్ అయి రావడంతో మొదటిసారి తేడా తెలుస్తోంది.

''పిల్లలు గొడవ పెడుతున్నారని బలవంతంగా వెళుతున్నాను. నాకు మిమ్మల్ని వదిలి వెళ్ళాలంటే బెంగగా వుంది'' రాత్రి తన మెడచుట్టూ చేతులు వేసి గారాలు పోతూ అంది రవళి.


''బెంగెందుకు? నువ్వెళ్ళేది మీ పుట్టింటికే కదా?'' అన్నాడు తను ఆమెపైట చెంగుతో ఆడుకుంటూ.

''నా బెంగ నా గురించి కాదు మీ గురించి. ఇక్కడ ఒంటరిగా మీరెలా వుంటారో అని'' తనని విడిపించుకుంటూ అంది దిగులుగా.

ఆమె మాటలకి ఆ క్షణంలో తను విలాసంగా నవ్వేడు.

''నా గురించి బెంగెందుకు? నేను నిక్షేపంలా వుంటాను''

''టైముకి భోజనం చేయండి. పాలవాడికీ పనమ్మాయికీ మీరు ఇంట్లో వుండే వేళల్లోనే రమ్మని చెప్పాను. కూరపొడి, సాంబార్ పొడి, పచ్చళ్ళు చేసి సీసాల్లో వుంచి లేబిల్సు అంటించాను చూసుకోండి. ఫ్రిజ్‌లో కూరగాయలు ముక్కలు కోసి పెట్టాను. అశ్రద్ధ చేయకుండా వండుకోండి. అప్పుడప్పుడు కురలవీ ఇస్తూండమని పక్కింటి పిన్నిగారికి చెప్పాను. ఓపిక లేకపోతే మొహమాట పడకుండా ఆవిడ్ని అడగండి'' అంటూ ఆమె అప్పగింతలు చెబుతుంటే తను ఆమె యెద ఒంపుల్లో తల దాచుకుని ఆమె గుండె కొట్టుకునే శబ్దాన్ని వింటూ అల్లరి చేయసాగాడు.



## తెలుగంటే ఎంతో ఇష్టం

స్వతహాగా తెలుగమ్మాయి అయిన సమీరారెడ్డి హిందీలో బిజీ హీరోయిన్ ఇప్పుడు. చిన్నప్పటి నుంచీ ముంబాయిలోనే వుండడంతో తెలుగు మాట్లాడ్డం కూడా సరిగా రాదామెకి. కానీ తెలుగు సినిమాల్లో నటించాలనే కోరిక మాత్రం బాగానే వుందిట. నరసింహుడు, అశోక్, జై చిరంజీవ- ఈ మూడు సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన సమీరాకి వాటి పరాజయం కాస్త నిరుత్సాహం కలిగించినా కూడా మంచి అవకాశం రావాలేగానీ తెలుగులో నటించడానికి తనెప్పుడూ రెడీయే అని అంటోంది.

ఆమె నుంచి వచ్చే పరిమళం తనని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఆ దగ్గరితనం ఏదో తెలియని హాయినివ్వసాగింది.

మరింత దగ్గరితనం పొందడం కోసం తన చేతులు ఆమె దుస్తులతో యుద్ధం చేయసాగాయి.

''ఇప్పుడవన్నీ అవసరమా? ఈ రాత్రి కరిగిపోయిందంటే మళ్ళీ ఇలాంటి రాత్రి రావాలంటే ఇరవై రోజులు ఎదురుచూడాలి'' అన్నాడు తను ఆమెని ముద్దుగా విసుక్కుంటూ.

ఇరవై రోజుల విరహాన్ని గుర్తుచేయగానే ఆమె కూడా తనని అల్లుకుపోయింది మాటలాపేసి.

ఎన్నాళ్ళుగానో పరిచయమైనవే అయినా.. ఆమె అందాలు ప్రతీరోజూ తనకి కొత్తగానే అనిపిస్తాయి.

ఆ అందాలని తనివితీరా ముద్దాడుతూ ఆమెని తన కౌగిలిలో బంధించేసాడు.

నీటిలో మంచులా..గాలిలో పరిమళంలా.. ఇద్దరూ ఒకరిలో ఒకరు కలిసిపోయారు. రసాస్వాదనలో కరిగిపోయారు.

రాత్రంతా ఇద్దరికీ కంటిమీద కునుకులేదు. దానికి తోడు ఉదయం వాళ్లని రైలెక్కించిన దగ్గర నుంచీ అదో రకమైన దిగులు. ఆ అలసట అంతా ముఖంలో కనిపిస్తోంది.

''ఏంటి గురూ పెళ్ళాం ఊరెళితే ఒక్కరోజుకే అలా అయిపోయావ్ కొత్తపెళ్ళికొడుకులా?'' అన్నాడు వాసు.

భార్యమీద దిగులు పెట్టుకోవడానికి కొత్త పెళ్ళికొడుకే కావాలా? నిజానికి కొత్త పెళ్ళికొడుక్కి భార్యతో వుండే అనుబంధం చాలా తక్కువ. ఆ అనుబంధం రోజులు గడిచే కొద్దీ బలపడుతుంది. అందుకే విరహంలో దిగులూ పెరుగుతుంది.

అదే మాట అన్నాడు కిరణ్ వాసుతో.

''నిజమేననుకో.. అదంతా మర్చిపోయి రిలాక్స్ వ్వాలనే కదా.. మోహన్ ఇంత కష్టపడి పార్టీ అరేంజ్ చేస్తున్నది'' నవ్వుతూ అన్నాడు వాసు.

''ఏమిటివాళ పార్టీలోని ప్రత్యేకత?''

వాసు కన్నుగీటి నవ్వి, నెమ్మదిగా అన్నాడు ''క్యాబరే! ఊర్వశీ బార్ వాళ్ళు ఎంతో రహస్యంగా అమ్ముతున్నారు టిక్కెట్లు. మనవాడు తన ఇన్‌ఫ్లూయెన్సంతా ఉపయోగించి సంపాదించాడు''

వింటున్న కిరణ్ గుండెలు ఝల్లుమన్నాయి. అలాంటి షోల గురించి తను పుస్తకాల్లో చదివేడు. స్నేహితులు చెప్పుకుంటుంటే విన్నాడు. ప్రత్యక్షంగా చూసే అవకాశం మాత్రం ఇంతవరకూ రాలేదు.

''నిజమా?'' అన్నాడు కిరణ్ ఆశ్చర్యంగా.

''అవును. దెబ్బతో నీ విరహం, దిగులూ ఎగిరిపోతాయ్'' అన్నాడు వాసు.

★ ★ ★

బార్‌లో వెలుతురు చాలా తక్కువగా వుంది. జనాలు కూడా చాలా తక్కువమంది వున్నారు.

మోహన్ మిత్రబృందం ఒక వారగా వున్న టేబిల్ దగ్గర కూర్చున్నారు. అందరి ముఖాలూ ఉద్విగ్నంగా ఉన్నాయి.

మోడర్న్‌గా అలంకరించుకున్న అమ్మాయిలు వచ్చి వగలుపోతూ అందరికీ కాక్‌టయిల్ సర్వ్ చేసారు.

''దేవుడికి మనం రెండు విషయాలకి కృతజ్ఞతలు చెప్పుకోవాలి'' గ్లాసు చేతిలోకి తీసుకుంటూ అన్నాడు మోహన్.

''ఎందుకు?'' అడిగాడు వాసు.

''ఒకటి మనకి పెళ్ళాలని ఇచ్చినందుకు. రెండు వాళ్ళకి పుట్టిళ్ళని ఇచ్చినందుకు'' అంటూ నవ్వాడు మోహన్. ''మన పెళ్ళాలకి పుట్టిళ్లనేదే లేకపోతే..అది వాళ్ళకి అత్యంత ప్రియాతిప్రియమైన స్థలమే కాకపోయి వుండుంటే వాళ్ళింత స్వేచ్ఛగా మనల్ని వదిలి పెడతారా? మనికిలాంటి అద్భుతమైన అవకాశాలు వస్తాయా?''

అందరూ నవ్వారు మోహన్ మాటలకి.

కిరణ్‌కి మళ్ళీ రవళి గుర్తొచ్చింది.

రాత్రి ఆమె పెట్టిన అప్పగింతలూ..ఉదయం రైలెక్కుతూ జాగ్రత్తలు చెబుతున్నప్పుడు ఆమె కళ్ళలో కదలాడిన నీళ్ళూ గుర్తొచ్చాయి.

మనసంతా బరువుగా అయిపోయింది. ఏదో అశాంతి..దాని నుంచి తప్పించుకోవడమెలా? తన మనసుకి శాంతి దొరికేదెలా?

కొద్దిసేపైనా ఆ దిగులుని మర్చిపోయి హుషారుగా వుండగలిగితే బాగుండును.

చేతిలోని గ్లాసు ఎత్తి అసహనంగా గడగడా తాగేసాడు.

అపుడపుడు పార్టీల్లో సరదాగా కాక్‌టయిల్ తీసుకోవడం తనకి అలవాటే...కానీ ప్రస్తుతం ఆ మత్తు కూడా తనకి స్వాంతననివ్వడం లేదు. ఇంకా ఏదో కావాలనిపిస్తోంది.

రెండో రౌండ్ కూడా పూర్తయింది. మాటలు కొంచెం గట్టిగా వినిపిస్తున్నాయి.

అప్పటి దాకా మంద్రంగా వినిపిస్తున్న సంగీతంలో ఏదో తేడా వచ్చింది.

అందర్నీ రెచ్చగొడుతున్నట్లుగా వుంది మ్యూజిక్.

టేబిల్స్ మధ్యలో వృత్తాకారంలో ఏర్పాటు చేసిన డయాస్ మీద కాంతివంతమైన వెలుతురు పడింది ఒక్కసారిగా.

చీకటిలో అక్కడికెప్పుడు చేరారో..అజంతా శిల్పాల్లాంటి నలుగురు అమ్మాయిలూ...గ్రీకు వీరుల్లాంటి ఇద్దరు అబ్బాయిలూ..ఆ వెలుతురులో వాయిద్యాల ఘోషకనుగుణంగా రెచ్చగొట్టే భంగిమల్లో నృత్యం చేయడం మొదలుపెట్టారు.

అందరూ కుర్చీల్లో ముందుకు జరిగారు. నిటారుగా కూర్చుని కళ్ళప్పగించి చూడసాగారు.

కిరణ్ కూడా కాక్‌టయిల్ సిప్ చేస్తూ ఉత్సుకతగా ముందుకు వంగాడు.

యవ్వనంలో వుండగా తను ఎన్నోసార్లు కలలుగన్నాడు. ఇలాంటి నృత్యాలు చూడాలని..ఇన్నాళ్ళకి అవకాశం వచ్చింది.

క్రమక్రమంగా మ్యూజిక్ హోరు పెరుగుతోంది.

నాట్యం చేస్తున్న అమ్మాయిలు తాము వేసుకున్న పొడవాటి దుస్తులని ఒక్కొక్కటీ తీసి విసిరేస్తున్నారు.

అర్ధనగ్నంగా కనిపిస్తున్న వాళ్ళ ఒంపుసొంపులు ప్రేక్షకులని రెచ్చగొడుతున్నాయి. వాళ్ళు చేస్తున్న నాట్య భంగిమలు అందరికీ మతులు పోగొడుతున్నాయి.

దాదాపు అరగంట కొనసాగింది అలాగే ఆ నృత్యం.

నాట్యం చేస్తున్న వాళ్ళ ఒంటిమీద కేవలం నామమాత్రపు ఆచ్ఛాదనలే మిగిలాయి.

ప్రేక్షకుల్లో గోల పెరిగిపోయింది. ఎవరూ కుర్చీల్లో కూర్చోవడం లేదు. అందరూ డయాస్ చుట్టూ చేరిపోయారు.

ఆ మత్తులో..ఆ కైపులో అంతా తమని తాము మర్చిపోయారు.

కిరణ్ మాత్రం అలాగే అశాంతిగా వుండిపోయాడు.

అంతా చూస్తున్నాడు, ఎంజాయ్ చేస్తున్నాడు కానీ తన మనసుకి కావాల్సిన స్వాంతన లభించినట్టు అనిపించడం లేదు.

''ఎలా వుంది షో'' గర్వంగా అడిగాడు మోహన్ బయటికి వచ్చేక.

''ఫెంటాస్టిక్'' అన్నారంతా.

''కిరణ్ ఏం మాట్లాడ్డం లేదేం?'' అన్నాడు మోహన్.

''ఇది చూసాక మనవాడికి విరహతాపం మరింత ఎక్కువైనట్లు వుంది'' నవ్వుతూ అన్నాడు వాసు.

అప్పటికే బాగా ఆలస్యమైయింది.

అందరూ. వీడ్కోలు తీసుకుని ఎవరిళ్ళకి వాళ్ళూ బయలుదేరారు.

వాసు అన్న మాటలు నిజమేననిపించింది కిరణ్‌కి. ఇవన్నీ తనలోని విరహ తాపాన్ని తగ్గించకపోగా మరింత పెంచాయి.

తన మనసులోని అశాంతి ఎక్కువైపోయింది.

దాన్ని పోగొట్టుకొని మనసుకి శాంతి చేకూర్చుకోవాలంటే ఇవేమీ కాదు. ఇంతకు మించి ఇంకా ఏదో కావాలి. ఏదో చెయ్యాలి.

లాభం లేదు. ఈ బాధ తట్టుకోవడం తనవల్ల కాదు!

ఆలోచిస్తూనే వేగంగా డ్రైవ్ చేస్తూ ఇంటికి చేరుకున్నాడు.

తాళం తీసి లోపలికి వెళ్ళాడు.

స్నానం చేసి బట్టలు మార్చుకున్నాడు.

మనసులో మళ్ళీ అదే అశాంతి.

ఈ ప్రపంచంలోని ఏ గొప్ప అనుభవమూ..ఎంత పెద్ద వ్యసనమూ పోగొట్టలేదనిపించే లాంటి అశాంతి...

ఏం చేయాలి? ఎలా భరించడం?!

దీన్నించి తప్పించుకోవడం ఎలా?

అతనికి హఠాత్తుగా ఒక ఆలోచన వచ్చింది.

గబ గబా బెడ్‌రూమ్‌లోకి నడిచాడు.

బీరువా తెరిచాడు. అతనికి కావలసినది దొరికింది.

ఆనందంతో అతని ముఖం విప్పారింది.

దాన్ని గుండెల కాన్చుకుని మంచం మీద వాలిపోయాడు. ఎంతో ప్రశాంతంగా అనిపించింది.

అందులో ముఖం దాచుకుని ఊపిరి కూడా పీల్చుకోలేనట్లుగా అలాగే వుండిపోయాడొక్క క్షణం. ఒక రకమైన పరిమళం అతన్ని చుట్టేసి ఉక్కిరిబిక్కిరి చేసింది.

మనసు క్రమ క్రమంగా శాంత పడసాగింది.

కాక్‌టైల్ పార్టీలోనూ, క్యాబెరే డాన్స్‌లోనూ లభించని మైమరపు...ప్రశాంతత!

అతని హృదయం మెల్ల మెల్లగా సేద తీరసాగింది. దిగులు తగ్గుముఖం పట్టసాగింది.

రాత్రంతా అలా 'దాన్ని' పట్టుకునే పడుకున్నాడు కిరణ్.

మర్నాడు ఉదయం మెలకువ వచ్చాక మంచం మీద తనని చుట్టుకుపోయి పడి వున్న ఆ వస్తువుని అపురూపంగా చూసుకున్నాడు.

అది..రవళి ఇంట్లో తరచుగా కట్టుకునే చీర!

రాత్రంతా ఆ చీర చెంగుతో ముఖం దాచుకునే పడుకున్నాడు.

☆

